# కలెక్టరేట్లో ఘనంగా గురజాడ జయంతి ఉత్సవాలు

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

2








# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

మంగళవారం | 10 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 10


## నగర శివారు ప్రాంతాల్లో రౌడీయిజంపై

# ఉక్కు పాదం

### యజమానులు దూరంగా ఉన్న స్థలాలపై రౌడీల కన్ను

### పీఎం పాలెం క్రైమ్ స్టేషన్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

విశాఖ క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 21 మనం న్యూస్: పీఎం పాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ ను శనివారం రాత్రి విశాఖ పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు ఫిర్యాదులు రికవరీ వివరాలు, తదితర ఫైళ్ళు నిశ్చితంగా పరిశీలించారు. తనిఖీలు అర్ధరాత్రి వరకు జరిగే అవకాశం ఉందని సిబ్బంది తెలిపారు. నగర్ శివారులో ఉండే పీఎం పాలెం పోలీస్ స్టేషన్, ఆరిలోవ పోలీస్ స్టేషన్ సిబ్బందిపై అనేక ఆరోపణలు ఉన్నాయి ఇటీవల సిపి నేరుగా ఫోన్లో సంప్రదించేందుకు ఫిర్యాదుదారులకు కొత్త విధానాన్ని ఏర్పాటు చేశారు దీంతో రెండు ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా ల్యాండ్ మాఫియా,రౌడీయిజం, మాదక ద్రవ్యాలపై ఎప్పటికప్పుడే కమిషనర్ శంకబ్రత బాగ్చి ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగానే పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు, అయ ప్రాంతాల్లో కేసులను డీల్ చేసే విధానం వీటన్నిటినీ క్షుణంగా పరిశీలిస్తున్నారు.



### దూరప్రాంతాల్లో యజమానులు.. కబ్జా గురవుతున్న విలువైన స్థలాలు

మధురవాడ ఎం పాలెం శివారు ప్రాంతాల్లో స్థలాలు కొనుగోలు చేసుకుని ఉద్యోగరీత్యా దూరప్రాంతాల్లో ఉండేవారి స్థలాలపై కొన్ని గ్యాంగులు కన్నేసాయి. ప్రధానంగా వీటి పై ఎక్కువ కాలం పాటు యజమాని దృష్టి సారించకపోవడాన్ని గమనిస్తూ ఉంటారు. అంచలంచలుగా కాంపౌండ్ నిర్మించడం

..మిగతా 2లో



## వేరే దేశాల్లో రాళ్లతో కొట్టి చంపేస్తారు

### కల్తీ నెయ్యితో ప్రసాదాలపై గంటా తీవ్ర వ్యాఖ్యలు

### సింహాచలం దేవస్థానం స్టోర్స్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సింహాచలం సెప్టెంబరు 22 మనం న్యూస్....కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా దేవుడి ప్రసాదాలను కల్తీ చేసిన వాళ్లని వేరే దేశాల్లో రాళ్లతో కొట్టి చంపేస్తారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. టిటిడి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడినట్టు తేలిన నేపథ్యంలో సింహాచలం దేవస్థానం స్టోర్ రూంలో శనివారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ప్రసాదాల నాణ్యతను, స్టాక్ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దేవాలయంలో ప్రసాదాల తయారీలో అపవిత్రమైన పదార్థాలు కలిసిన నాణ్యత లేని పదార్థాలు వాడడం ఘోరమైన విషయమని చెప్పారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఎంతో పవిత్రమైన వ్యవస్థను నాశనం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 2020- 2021లో రూ.591 గా ఉన్న కేజీ నెయ్యి, 2024 ఏప్రిల్ లో రూ.344కు ఏరకంగా సరఫరా చేయగలుగుతారనే ఆలోచన చేయకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ లో అనేక ఆరోపణలతో

..మిగతా 2లో



## విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ నిర్మాణాలు కూల్చివేత

( వార్త మెయిన్ లో)

## గంటా కోసం గణనాథుడు ఎదురుచూపులు

### నిరాశతో తెలుగు తమ్ముళ్లు భీమిలి భారీ గణనాధుని దర్శనానికి ఎమ్మెల్యే దూరం ముచ్చటగా మూడు సార్లు మాటతప్పిన ఎమ్మెల్యే చంద్రంపాలెం భారీ గణనాధుడుకి దక్కని గౌరవం సమయం కుదరక రానట్లా లేక వేరే ఇతర కారణాల చేత దూరమా



మధురవాడ సెప్టెంబరు 22 మనం న్యూస్....భీమిలి నియోజకవర్గం మొత్తం మీద వినాయచవితి ఉత్సవాలు లో భాగంగా అతి భారీ గణనదుడిని చంద్రంపాలెం లో నిలిపారు. ఈ భారీ గణనదుడిని చూసేందుకు భీమిలి నియోజక వర్గం ప్రజానీకం మొత్తం సూదురా ప్రాంతాలలో ప్రజలు వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. కానీ భీమిలి నియోజకవర్గం నుండి అతి భారీ మెజారిటీతో గెలిచిన కూటమి నేత గంటా శ్రీనివాసరావు కి మాత్రం ఇప్పటివరకు దర్శన భాగ్యం కుదరలేదు. భారీ విగ్రహం నిలిపి శనివారం నాటికీ 15 రోజులు గడిచిన ఇప్పటివరకు ఆయనకి తీరిక కుదర్లేదు.ఈ విగ్రహాన్ని చూసేందుకు ఎమ్మెల్యే కోసం రెండు సార్లు ముహూర్తం పెట్టారు కానీ అనివార్య కారణాలు చేత రాలేకపోయారు. మరల ముచ్చటగా మూడో సరి ముహూర్తం

..మిగతా 2లో

## నగర శివారు ప్రాంతాల్లో రౌడీయిజంపై

# ఉక్కు పాదం

మొదటి పేజీ తరువాయి...

గేటు ఏర్పాటు చేయడం ఒక బోర్డు ఏర్పాటు చేసి అమ్మకానికి పెట్టేస్తుంటారు. యజమానికి తెలిసేలోపు డబ్బులు చేతులు మారిపోతాయి. తర్వాత ఈ తరహా కేసులను పోలీసులు ఏమి చేయలేని పరిస్థితి. దీనిని ఆసరాగా చేసుకొని కొన్ని రౌడీ గ్యాంగ్లో తరహా మాసాలకు పాల్పడుతున్నార తల యజమాని నుంచి ఉన్నతాధికాలకు ఫిర్యాదులు అందడంతో సిపి నేరుగా రంగంలోకి దిగి శివారు ప్రాంతాల్లో ఈ తరహా రౌడీయిజాన్ని గుండాయిజంపై ఉక్కు పాధం మోపేందుకు సిద్ధమవుతున్నారు.

# వేరే దేశాల్లో రాళ్లతో కొట్టి చంపేస్తారు

మొదటి పేజీ తరువాయి...

ముస్లిం యాజమాన్యంలో నడుస్తున్న ప్రీమియర్ అగ్రో టెక్ ఫుడ్స్ 2022-2023లో రూ.393 ధరకు ఏ విధంగా సరఫరా చేయగలుగుతారని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరుగుతుంటే నెయ్యి ధరలు మాత్రం తగ్గించి సరఫరా చేయడానికి ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్లు రాష్ట్రంలోని ఆలయాల్లో జరిగిన ఇలాంటి అపచారాలకు జగన్మోహన్ రెడ్డికి ఏ శిక్ష విధించాలని నిలదీశారు. స్టోర్ లోని 3 నెలల సీసీ కెమెరా ఫుటేజ్ లు పరిశీలించి అక్రమాలు నిగ్గు తేలుస్తామని, ఇంకో 3 సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. గత ప్రభుత్వ హయంలో ఆలయాల్లో చోటు చేసుకున్న తప్పులకు భక్తులకు తాము క్షమాపణ చెబుతున్నామని తెలిపారు. భక్తులు కోరుకునే విధంగా పరిస్థితులను చక్కదిద్ది ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని, నాణ్యమైన ప్రసాదాలను అందిస్తామని గంటా చెప్పారు. టిటిడిలో మాదిరిగా అపచారానికి ప్రాయశ్చిత్తంగా సింహాచలంలో కూడా సంప్రోక్షణ



అవకాశాలు పరిశీలించారని ఆయన సూచించారు. దేవస్థానానికి వేల ఎకరాలు ఇచ్చిన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజుకు పోటీగా మరో చైర్మన్ ను నియమించి వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. కల్తీ సరుకులు వాడడానికి కారణమైన ఎవరినీ వదిలి పెట్టేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారన్నారు. ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం వంద రోజుల సంబరాలు చేసుకుంటుంటే డైవర్షన్ పాలిటిక్స్ అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం అన్నదానంలో వడ్డిస్తున్న అన్నప్రసాదాన్ని రుచి చూశారు. గంటా వెంట దేవస్థానం ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుజాత, భీమిలి టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, 98 వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం పాల్గొన్నారు.

# గంటా కోసం గణనాథుడు ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి...



ఫిక్స్ చేసి శనివారం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కమిటీ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. ఆఖరికి అన్నసంతర్పణ కార్యక్రమానికి కూడా ఆయన రాకపోయే సరికి తెలుగు తమ్ముళ్లు తీవ్ర నిరాశ చెందరు. ఈ నెల 22 ఆదివారం నాడు సాయంత్రంతో భారీ ఊరేగింపు ఉత్సవాలుతో చంద్రంపాలెం భారీ గణనదుడి ఉత్సవాలు ముగుస్తున్నాయి. దీనితో భీమిలి నియోజకవర్గం మొత్తం మీద నెల్కొల్పిన భారీ వినాయకుడు ని దర్శన భాగ్యనికి గంటా శ్రీనివాసరావు దూరమైనట్లే అంటూ స్థానిక ప్రజలు, అభిమానులు, తెలుగు తమ్ముళ్లు, కూటమి నేతలు చెవులు కొరుక్కుంటున్నారు. అసలు స్థానిక ఎమ్మెల్యే రాకపోవడానికి కారణం నిజంగానే తీరిక లేకపోవడమా లేక వేరే ఇతరాత్ర కారణాలు చేత రానట్లా అని స్థానిక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. చంద్రంపాలెం ప్రాంతం అంటే పసుపు రంగు పులుముకున్న టిడిపి కంచుకోట మరి అటువంటి టిడిపి కంచుకోట అయినటువంటి చంద్రంపాలెం భారీ మెజారిటీతో గెలిపించుకున్న గంటా శ్రీనివాసరావు ఎంతో ఘనంగా ఉత్సవంలా నిర్వహిస్తున్న గణనాథుడు ఉత్సవాలకు ఎందుకు దూరమయ్యారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. పైగా ఈ ఉత్సవ పోస్టర్ ను స్వయంగా అయన స్వగృహంలోనే అయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. గంటా రాకుండా వేరే ఇంకెవరైనా అడ్డుపడుతున్నారా అంటూ స్థానిక ప్రజలు, నేతలు మాట్లాడుకుంటున్నారు. నిత్యం భీమిలి లో జరిగే కార్యక్రమలకు చంద్రం పాలెం మీదుగా వెళ్తున్న గంటా కి ఒక్క క్షణం ఇలా వచ్చి దేవుడు దర్శనకి తీరిక లేదా అంటూ స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరి రోజైన ఆదివారం నాడు జరిగే ఊరేగింపు ఉత్సవానికైనా అయన పాల్గొని గణపతి దర్శనం చేసుకుంటారా అని స్థానిక ప్రజలు అయన రాకకై ఆశతో ఎదురు చూస్తున్నారు.

# రైతులు, పేదల భూములను రక్షించడం కోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం

**రెండో రోజు సంపతిపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం**

**ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రసరణ**

**వైకాపా ప్రభుత్వంలో జరిగిన ల్యాండ్ పూలింగ్ అవకతవకలపై, భూ కబ్జాలపై విచారణ జరిపిస్తాం**

**ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**




అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి):
అనకాపల్లి మండలం సంపతిపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ నంబారు నాగమణి శ్రీను, ఎంపీటీసీ కడిమి గణేష్ అధ్యక్షతన జరిగిన రెండో రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డీ పరమేశ్వర రావు, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు, పేదల భూములను రక్షించడం కోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామన్నారు. వైకాపా ప్రభుత్వంలో జరిగిన సంపతీపురం, కుంచంగి, తదితర గ్రామాల్లో జరిగిన ల్యాండ్ పూలింగ్ అవకతవకలపై, భూ కబ్జాలపై విచారణ జరిపిస్తామని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి 100రోజుల పాలనలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలును ప్రజలకు వివరించారు. అలాగే ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రసరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా గురజాడ జయంతి ఉత్సవాలు

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, సెప్టెంబర్ 21 మనం బ్యూరో :- గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నివాళు లర్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గురజాడ అప్పారావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిది, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఈరోజు గురజాడ అప్పారావు గురించి మాట్లాడుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గురజాడ అప్పారావు వంటి మహానుభావుల రచనల ద్వారా సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. సమాజంలో వర్ణ వివక్ష రూపుమాపేందుకు గురజాడ అప్పారావు ఎన్నో రచనలు చేశారని, వాటిని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు నాటకాలు మరియు పాటల రూపంలో ప్రదర్శించేవారని కలెక్టర్ తెలిపారు. భావితరాలకు అదే స్ఫూర్తిని మనందరం అందించాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తు కోసం కొంత సమయం కేటాయించి ఇటువంటి విషయాలపై అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, డి ఎల్ డి ఓ మంజుల



వాణి, డిపిఓ శిరీష, డి పి ఇ ఆర్ ఓ నాగలక్ష్మి, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తో పాటు కలెక్టరేట్లో గల అన్ని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా..?? స్వచ్ఛత హి కార్యక్రమం..!!

**ప్రధాని, సీఎం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతార్..!!**

**నీరు గారుతున్న...స్వచ్ఛత హి కార్యక్రమం**

**మూడు రోజులు గా కుప్పలు గా పేరుకుపోయిన పారశుధ్యం**

**మురుగు తో నిండి పోయిన డ్రైనేజి కాలువ**

**పట్టించుకోని జీవీఎంసీ శానిటేషన్ అధికారులు**



అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని స్థానిక గాంధీ మార్కెట్ దరి 80 వార్డు లో కాయగూరల మార్కెట్ డంపింగ్ మార్కెట్ గా మారిపోయింది. ఈ మార్కెట్ సమీపంలో



గత మూడు రోజులు గా జీవీఎంసీ శానిటేషన్ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం తో కుళ్ళిన కాయగూరలు వ్యర్ధాలు కుప్పలు తెప్పలు గా చెత్త వ్యర్ధాలు తో గుట్టలు, గుట్టలు గా అపారశుధ్యం పేరుకుపోతుంది. దీనితో ప్రధాని మోడీ కేంద్రం ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సీఎం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు తో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 2 వారాలు పాటు ప్రత్యేకంగా, ఎంతో ప్రతిష్టమకంగా చేపట్టిన స్వచ్చత హే సర్వేక్షన్ కార్యక్రమం జీవీఎంసీ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహారిచడం తో అవహేళన పాలవుతుంది. ప్రస్తుతం క్లాప్స్ లోడర్స్ వేతనాలు కోసం ధర్నాలు చేస్తుండంగా మిగతా సిబ్బంది ని ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయకుండా నివాసాలు మధ్య మురుగు తో నిండి పోయిన డ్రైనేజి కాలువ వలన తీవ్ర దుర్గంధం, దోమలు తో ప్రజలు ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలు బారిన పడుతున్నారు. ఈ కాయగూరల మార్కెట్ కు, పక్కనే ఉన్న పాత బెల్లం మార్కెట్ వచ్చే వ్యాపారులు, స్థానిక ప్రజలు, ఈ రహదారి లో నడిచే బాటసార్లు, వాహనదారులు తీవ్రంగా వెదజల్లుతున్న కంపు భరించలేక అనేక ఆగచాట్లు పడుతున్నారు. ఇక్కడ శానిటరీ సూపర్ వైజర్ పర్యవేక్షణ లేకపోవడం తో ఎప్పటికప్పుడు చెత్త బిన్ లలో చెత్త సిబ్బంది ఎత్తికుండా చోద్యం చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. కానీ ప్రజలు ఆరోగ్యం గురించి చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేయాలని అనిపించకపోవడం చాలా సిగ్గుగా, విచారించదగిన విషయం గా అనిపిస్తుంది. ఇప్పటికైనా జీవీఎంసీ శానిటరీ అధికారులు, సూపర్ వైజర్ పట్టించుకోకుండా ఉన్న 80 వార్డు కాయగూరలు గాంధీ మార్కెట్ నిర్లక్ష్యం గా రోడ్డు మీదే పేరుకుపోయిన చెత్త, కుళ్ళిన కాయగూరలు వ్యర్ధాలు వెంటనే తొలగించి ఇప్పటికైనా నీరు గారుతున్న...స్వచ్ఛత హి కార్యక్రమం పారిశుద్యం పై జీవీఎంసీ శానిటేషన్ అధికారులు శ్రద్ధ చూసి ప్రజలు దుర్గంధం, దోమలు, అనారోగ్యాలు బారిన పడకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, మార్కెట్ కు వచ్చే వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రెయిన్బో వినాయక నవరాత్రుల్లో అన్నదానం



విశాఖపట్నం సెప్టెంబర్ 20 మనం న్యూస్: విశాఖపట్నం వెలంపేట ప్రాంతంలో రెయిన్బో బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 3000 మంది ప్రజలు హాజరయ్యారు. రెయిన్బో బాయ్స్ వినయ్ సతీష్ శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో మాజీ కార్పొరేటర్ పిల్లి వెంకటరమణ, ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ కందుల నాగరాజు స్వయంగా ప్రజలకు భోజనాన్ని వడ్డించారు. యువత క్రమశిక్షణతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇదిలా ఉండగా అణుపు కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని రైన్బో యువకులు తెలిపారు.

## శ్రీలక్ష్మీ గణపతి హెూమం లో ప్రత్యేక పూజలు చేసిన దాడి రత్నాకర్



అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణం లోని స్థానిక కస్పావీధి లక్ష్మి గణపతి వినాయక మహెూత్సవంలో మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజి బాబు శ్రీదేవి, కోటిపల్లి శ్రీను సంతోష్ దంపతులు ఆధ్వర్యంలో చవితి తిది శనివారం సందర్భంగా వినాయక మండపం వద్ద శ్రీలక్ష్మీ గణపతి హెూమం ఘనంగా జరిగింది. ఈ హెూమ%శీ%లో పూర్ణాహుతి లో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం పాల్గొన్నారు. కోటిపల్లి జేజిబాబు, కోటిపల్లి శ్రీను, రిసు అప్పలాచారి, మల్లిబాబు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర నాయకులును కలిసిన ఉద్దండపురం కూటమి నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :జనసేన రాష్ట్ర నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్, గెడ్డం బుజ్జి ని ఉద్దండపురం కుటమి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల వెంకటరమణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్ ,ఐటిడిపి ఇన్చార్జి పొడగట్ల వీరబాబు, బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ సీతాల స్వామి, పేకేటి రాము,తుమ్మల అప్పారావు, మర్యాదపూర్వకంగా కలిశారు.






## మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

నక్కపల్లి, సెప్టెంబర్ 21 మనం న్యూస్:అనకాపల్లి జిల్లా,పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో రమణయ్య పేట గ్రామంలో హెూం మినిస్టర్ వంగలపూడి అనిత ఆదేశాలతో కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ పనులను ప్రజలకు వివరిస్తూ వచ్చిన మొదటి నెలలోనే మెగా డీఎస్సీ,5 రూపాయలకే అన్నా కేంటీన్ ద్వారా భోజనం,ఒకేసారి 1000 రూపాయలు పెన్షన్ పెంచడం,లాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దు,1వ తేదిన ఉద్యోగస్తులకు జీతాలు చెల్లించడం, వరదలతో అతలాకుతలం అయిన విజయవాడలో 10 రోజులు తిండి,నిద్రాహారాలు మాని బస్ లోనే ఉంటూ ప్రజలను కాపాడడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలు మెప్పు పొందిందని వారు తెలియజేశారు. ఈయన కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ వైబోయిన రమణ,చినదొడ్డిగల్లు మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు, పాయకరావు పేట టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు కర్రి ఆంజనేయులు,గ్రామ అధ్యక్షులు కంఠం చిట్టిబాబు, జనసేన గ్రామ అధ్యక్షులు కశిరెడ్డి ఆదినారాయణ, ఉద్దండపురం టీడీపీ గ్రామ అధ్యక్షులు తుమ్మల వెంకటరమణ, జనసేన నాయకులు తుమ్మల శ్యామ్ కుమార్, గుల్లిపాడు గ్రామ అధ్యక్షులు సోము,నక్కపల్లి ఐటీడీపీ ఇంచార్జి గంట్యాడ రమేష్,గరగా రాజేష్,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా

**సభాపతికి బ్రహ్మరథం పట్టిన ఎల్లవరం గ్రామస్తులు**




గొలుగొండ సెప్టెంబర్ 21 మనం న్యూస్:-ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని ఎల్లవరం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సభాపతి అయ్యన్నపాత్రుడు విచ్చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో ఎల్లవరం గ్రామానికి రూ 2.81 కోట్లు నిధులు మంజూరు చేశాం అని, ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా అని సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండలం, ఎల్లవరంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన వివరించారు.దీపావళి నుంచి ఉచితంగా మూడు సిలిండర్లు పంపిణీ చేయనున్నారు అని అన్నారు.గత ప్రభుత్వం హయాంలో పంచాయతీకి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, కానీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలపై ఎల్లవరం పంచాయతీకి రూ. 7 లక్షలు మంజూరు చేశారని అన్నారు.ఎల్లవరం గ్రామం నాకు మెజారిటీ ఇచ్చింది, వారికి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాదే అని అయ్యన్నపాత్రుడు అన్నారు.కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ కార్యక్రమం చేపట్టాలన్నా కొంత సమయం పడుతుందని,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకెళ్లి ఖజానా ఖాళీగా అప్పజెప్పిందని ఆయన ఆరోపించారు16,437 ఉద్యోగాల కోసం మెగా డి.ఎస్.సి ప్రకటించాం. పెన్షన్లు పెంచి, సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్క రోజులోనే పంపిణీ చేస్తున్నాము.నర్సీపట్నం ఆస్పత్రులకు వచ్చే రోగులకు తక్కువ ధరలో భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశాం అని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు . ఉద్యోగస్తులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు వేస్తున్నాం, అని అయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జై రామ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగిర్ల అప్పలనాయుడు ( నానిబాబు), కే ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ సూర్యచంద్ర, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**పరిసరాలు పరిశుభ్రత కు నడుం కట్టిన వైద్యులు, అధికారులు, సిబ్బంది**
**పరిసరాలు పరిశుభ్రత తోనే మానసికంగా ఆరోగ్యం**
**ఆసుపత్రి సూపెరండెంట్ శ్రీనివాసరావు**








అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అన్ని విభాగాల్లో, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతా కార్యక్రమం చేపట్టారు. శనివారం ఉదయం స్వచ్ఛత హీ సేవ సమైక్యతా కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపెరండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యులు, అధికారులు, సిబ్బంది తో కలిసి ప్రారంభించి%శీ%చారు. పరిసరాల్లోని చెత్త, చెదరాలను ను తొలగించి అధికారులు, సిబ్బంది అందరిలో స్ఫూర్తిని నింపారు. పిచ్చి మొక్కలు, గడ్డి, ప్లాస్టిక్ కవర్లు, గాజు పెంకులను తొలగించి చెత్త తొట్టిలో వేశారు. ఆసుపత్రి, వైద్యులు, అధికారులు, సిబ్బంది కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యై పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపెరండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ నెల సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అనకాపల్లి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శనివారం ఉదయం ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో పాల్గొని ఆసుపత్రి లోపల, బయట అన్ని విభాగాల్లో పరిసరాలు, మరుగు దొడ్లు పరిశుభ్రంగా ఉండేటట్లు ఆసుపత్రి వైద్యులు, అధికారులు, సిబ్బంది కలిసి పరిసరాలు పరిశుభ్రత చేపట్టామని, అలాగే ఇక నుండి ప్రతినెల 15 రోజులు కు ఒకసారి ఈ కార్యక్రమం చేపట్టాలని, ప్రతి ఒక్కరు ఎటువంటి వివాదాలకు, సమస్యలు కు ఆస్కారం లేకుండా ఒకరిని ఒకరు సమన్వయ%శీ% చేసుకుంటూ అంకిత భావం తో పనిచేయాలని ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రత గా ఉండాలని చెప్పే ఆరోగ్య శాఖ వైద్యులు సిబ్బంది ఆచరణలో చూపించాలని స్వచ్ఛత హి సేవ కార్యక్రమం కు అందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్, లూసీ కోర్డిలియా నర్సింగ్ సూపెరండెంట్ విజయ, హెడ్ నర్స్ పద్మావతి, అన్ని విభాగల వైద్యులు, అధికారులు, సిబ్బంది, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ను పరిశీలించిన న్యాయమూర్తి ధర్మారావు



అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): అనకాపల్లి సబ్ జైల్ ను ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధర్మా రావు శనివారం పరిశీలించారు. జైల్ పరిశీలన లో భాగముగా మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. జైల్లో ఉన్న నిందితులతో మాట్లాడారు. ఏ ఏ నేరాల్లో అరెస్టు అయ్యారో తెలుసుకొని వారి భవిష్యత్తు కు సంబంధించి సూచనలు చేసారు. ఆహార మెను వివరాలను పరిశీలించారు. జైల్ పరిసరాల్లో అపరిశుభ్రత ను త్వరగా తొలగించాలని అధికారులకు సూచించారు. న్యాయ సహాయకులు సాయిరాం, ఎం ఎల్ ఎస్ సి ప్రతినిధి సత్యనారాయణ, జైల్ సూపరెండెంట్ గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రమణయ్యపేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**పాల్గొన్న కొప్పిశెట్టి వెంకటేష్**

నక్కపల్లి, సెప్టెంబర్ 21 మనం న్యూస్:– కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలో రమణయ్యపేట గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలనలో చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ప్రతి ఇంటింటికి అంటించారు.



ఈ కార్యక్రమంలో, అడ్వకేట్ టిడిపి నాయకులు కర్రి ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు, కసిరెడ్డి ఆదినారాయణ, ఉద్దండ పురం జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, ఉద్దండ పురం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల వెంకటరమణ, చిన్న దొడ్డిగల్లు మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు, ఐ టి డి పి మండల ఇంచార్జ్ గంట్యాడ రమేష్, గుల్లిపాడు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు, కోమర్తి సోము,పాల్గొన్నారు.

## ఇసుక అందుబాటులో ఉంచాలి: సిఐటియు




మధురవాడ సెప్టెంబరు22 మనం న్యూస్: ఇసుక అందుబాటులో లేకపోవడంతో పాటు,రెట్టింపు ధరలకు అమ్మడం వలన నిర్మాణాలు మందగించడంతో కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటీయు మధురవాడ జోన్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.ఇసుక సమస్య క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంతో ఆగ్రహం చెందిన కార్మికులు శనివారం మధురవాడ మార్కెట్ కూడలి వద్ద సేవా రహదారి లో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవన,ఇతర నిర్మాణ కార్మికులు పడుతున్నా కష్టాలు,ఆర్థిక ఇబ్బందులు పరిష్కారం చెయ్యాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు నెలలుగా ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో నిర్మాణాలు నిలిచిపోయి కార్మికులకు పనులు లేకుండా పోయాయని తెలియ జేశారు.ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఇసుక సమస్య పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు.పనులు లేకుండా పోయాయని కావున భావన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.ప్రభుత్వం ఇస్తామన్న ఉచిత ఇసుక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జోన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి రాజ్ కుమార్, డి కొండమ్మ,నాయకులు డి అప్పలరాజు,భావన నిర్మాణ కార్మిక సంఘాల అధ్యక్షులు ఎం అప్పన్న, ఏ లక్ష్మణ,డి రవి,కే రమణ,టీ రామకృష్ణ,ఎస్ భాస్కరరావు, బి రమణ,అనంతరావు,బి పాపారావు, జీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా ప్రసాదం పైన కూడా రాజకీయమేనా..!!

**ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి ఇది తగునా?**
**వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ దంతులూరి దిలీప్ కుమార్**

అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): దేవుడు ప్రసాదం పైన కూడా రాజకీయం చేయడం చంద్రబాబుకే చెల్లిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయ్యేవరకు ఈ విషయాన్ని ఎందుకు బయట పెట్టలేదని ఇప్పుడు మాత్రమే ఎందుకు ప్రకటించారని ఆయన నిలదీశారు. తుమ్మపాలలో శనివారం ఆయన స్వగృహంలో మాట్లాడారు. ఎప్పుడైనా ప్రభుత్వంలో ఉన్న వారు ఆరోపణ చేయడం అనేది ఇప్పుడే చూస్తున్నామని అది నిజమని తేలితే కేంద్రంలోని రాష్ట్రంలోని అధికారంలో ఉన్నది కూటమే కాబట్టి విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని నిలదీశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఎంతో విశిష్టత కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని రాజకీయంగా వాడుకోవడం ఎంతవరకు తగును అన్నారు. హిందువుల మనోభావాలను, వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం, టీటీడీ విశిష్టతను కాపాడాల్సిన వ్యక్తే తప్పుడు ప్రచారం చేస్తూ ఆంధ్ర రాష్ట్రానికి అవమానాన్ని తెచ్చిపెడుతున్నారన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాల్సిన వ్యక్తి దెబ్బతీసేలా చంద్రబాబు ప్రవర్తిస్తున్నారన్నారు. వాస్తవానికి తిరుపతి లడ్డూలో నాణ్యత లోపించినా, చంద్రబాబు చెబుతున్నట్టు కొవ్వు కలిపిన ఆ విషయం తొలిత తెలియజేయాల్సింది తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అని కానీ తెలుగుదేశం కార్యాలయం నుంచి ఎందుకు ప్రకటన విడుదల చేశారని నిలదీశారు. కావాలనే కూటమి పాలనపై జరుగుతున్న చర్చను పక్కదారి పట్టించాలనే ఉద్దేశంతోనే ఈ తప్పుడు ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చారని దిలీప్ ఆరోపించారు. స్వామివారి ప్రసాదంలో అపచారం జరిగితే న్యాయ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, ప్రధానమంత్రికి ఈ విషయం పై లేఖ రాస్తానని న్యాయవిచారణ చేయాలని కోరతానని చెబుతుంటే అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి మాత్రం ఆ దిశగా ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. కావాలనే వైయస్సార్ కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. వెంకటేశ్వర స్వామి దగ్గర తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని న్యాయ విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని ఆ దిశగా చర్యలు తీసుకొని టీటీడీ విశిష్టతను హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు.



# పరిసరాలు పరిశుభ్రం చేసిన జిల్లా ఎస్పీ ఎం దీపిక

**కార్యక్రమంలో ఎస్పీ తో పాటు పాల్గొన్న అధికారులు, సిబ్బంది**




అనకాపల్లి, సెప్టెంబర్ 21 మనం బ్యూరో :స్వచ్ఛత హీ సేవ – 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయ పరిసరాల్లో జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక పరిశుభ్రతా చర్యలు చేపట్టారు.అలాగే జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లలో జిల్లా పోలీసులు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.శనివారం ఉదయం స్వచ్ఛత హీ సేవ సమైక్యతా కార్యక్రమాన్ని



ప్రారంభించి, జిల్లా ఎస్పీ కార్యాలయ పరిసరాల్లోని చెత్తను తొలగించి అధికారులు మరియు సిబ్బంది అందరిలో స్ఫూర్తిని నింపారు. పిచ్చి మొక్కలు, గడ్డి, ప్లాస్టిక్ కవర్లు, తొలగించి చెత్తను తొట్టెలో వేశారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యంగా ఉంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి నెలలో ఒక రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, డీఎస్పీలు పి.నాగేశ్వరరావు, ఏవో శ్రీమతి బి.శారద,ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, వినోద్ బాబు, సతీష్, ఎస్సై ఆదినారాయణ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చింతూరు మండల కేంద్రంలో సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల పంపిణీ

చింతూరు, 19 సెప్టెంబర్ 2024: చింతూరు మండలంలోని రైతులకు సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులను శనివారం రోజున ఆర్.బి.కె. కేంద్రాల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు, ఎంపీపీ కమల చేతుల మీదుగా రైతులకు ఈ సబ్సిడీని అందజేశారు. విత్తనాలు, ఎరువులు పంపిణీ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సన్న మరియు చిన్న కారు రైతులకు యూరియా సబ్సిడీ పై అందజేస్తున్నామని, ప్రతి రైతు సేవా కేంద్రం ద్వారా రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను అందజేసి, అవసరమైన ఎరువులను తీసుకోవచ్చని తెలియజేశారు.

ప్రతి రేషన్ కార్డుకు 8 కిలోల యూరియా అందుబాటులో ఉంచామని, రైతులు సకాలంలో వచ్చి ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా, రైతులకు మినుములు 100 క్వింటాళ్లు, పెసలు 65 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్.బి.కె. కేంద్రాలు, కొమ్మూరు మరియు ఏజీ కోడేరు కేంద్రాల్లో ఎరువులు, పటాస్, యూరియా అందుబాటులో ఉన్నాయని, రైతులు వీటిని సబ్సిడీ ద్వారా పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ జి. శరత్, ముత్తయ్య, నవీన్ మరియు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## సింగపూర్, మలేషియాలో జరిగే అంతర్జాతీయ క్రీడా పోటీలకు తల్లి, తనయ

**నేడు సింగపూర్ పయనం**

నర్సీపట్నం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ : రోలుగుంట మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కలగర్ల నాగజ్యోతి, ఆమె కుమార్తె కలగర్ల సాహితి ఈనెల 23 నుండి సింగపూర్ మలేషియాలో జరిగే అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.శనివారం వీరు ఇరువురు సింగపూర్ బయలుదేరి వెళ్లారు. ఈమె స్వస్థలం రావికమతం మండలం కొత్తకోట. నాగజ్యోతి పవర్ లిఫ్టింగ్ పోటీలలోనూ, ఆమె కుమార్తె సాహితి స్విమ్మింగ్ పోటీలలోనూ పాల్గొంటున్నారు. వీరు రెండు మూడు సంవత్సరాలుగా వరుసగా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని వరుస విజయాలు సాధించి ఇప్పటికే అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు. నాగజ్యోతి అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని ఇప్పటికే ఎన్నో బంగారు పతకాలు గెలుచుకున్నారు. తల్లిని మించిన తనయ గా సాహితీ కూడా వివిధ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని అనేకసార్లు బంగారు పతకాలు సాధించడమే కాక రాష్ట్రపతి అవార్డు సొంతం చేసుకున్నారు. జలదిగ్బంధన విద్యలో ఉత్తమ ప్రతిభ చూపి తనకు తానే సాటిగా నిరూపించుకొని, 32 ప్రపంచ రికార్డులు సొంతం చేసుకుంది సాహితి. ప్రస్తుతం వీరు యునైటెడ్ భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటున్నారు. కాగా శనివారం సింగపూర్ ప్రయాణమైన వీరిరువురిని పలువురు అభినందించి అంతర్జాతీయ పోటీలలో మంచి ప్రతిభ చూపి దేశానికి గర్వకారణంగా నిలవాలని కోరారు.






## ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో శ్రమాధానంతో పరిశుభ్రత

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 21 (మనం న్యూస్): ముంచంగిపుట్టు మండలంలో గల అన్ని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో " శ్రమధానంతో పరిశుభ్రత " అనే కార్యక్రమాన్ని చేపట్టామని ఏ టి డబ్ల్యూ స్వర్ణలత అన్నారు.




శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ఆదేశాల మేరకు మండలంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో శ్రమధానంతో పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉన్న చెత్తా చెదారం తొలగించడం శుభ్రపరచడం డ్రైనేజీ కాలువలో ఉన్న చెత్తను తీసి శుభ్రపరచడం జరిగిందన్నారు.

పాఠశాల ఆవరణం చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆమె సూచించారు.

విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు తరగతి గదులతో పాటు వసతిగృహాల్లో చెత్తాచెదారాలు వేయకుండా పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటూ బాగా విద్యను అభ్యసించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె అన్నారు. శ్రమాధానంతో పరిశుభ్రత కార్యక్రమాన్ని మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల–2లో నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ ప్రకాష్ ఉపాధ్యాయులు పి రాధాకృష్ణరత్నకుమారి పి కౌసల్య, అశోక్ కుమారి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సంస్కార స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛత హీ సేవా

తగరపువలస, సెప్టెంబర్ 21, మనం న్యూస్: స్వచ్ఛభారత్ మిషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా దివిస్ చిప్పాడ యూనిట్ శనివారం తమ వంతు భాగంగా కంపెనీ డైరెక్టర్ ఎస్.దేవేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి. రమణ సహ ఉద్యోగులందరూ స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.దేవేందర్ రావు, మాట్లాడుతూ ప్రతి పౌరుడులో పరిశుభ్రతను సహజమైన అలవాటుగా, ప్రధాన సామాజిక విలువగా మార్చటం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్స్ వైవిస్ కోటేశ్వరరావు, ఈ.రామకృష్ణ సీనియర్ మేనేజర్ ఈ.ప్రసాదు, దివిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానానికి రూ 3 వేలు, విరాళం ఇచ్చిన తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమినాగేశ్వరరావు



దేవరాపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్ : మండలంలోస్థానిక బోయిలకింతాడ గ్రామంలో పవర్ ఆఫ్ యూత్ వినాయకుడు అన్నసంతర్పణ కార్యక్రమానికి, యూత్ ను దృష్టిలో పెట్టుకొని,3000 రూపాయలు సరదాగా కార్యక్రమం చేసుకోమని మాడుగుల నియోజకవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఏ అవసరం ఉన్న గౌరవ శాసనసభ్యులు మ్మెల్యే బండా సత్యనారాయణ మూర్తికి, తెలియజేసి పని అయ్యేవిధంగా ప్రయత్నిస్తానని తెలియజేయడం జరిగింది ఆయన తెలిపారు.

# ఈనెల 30 నుండి వైద్య ఒప్పంద కార్మికుల సమ్మె



భీమునిపట్నం, సెప్టెంబర్ 21, మనం న్యూస్: సామాజిక ఆరోగ్య కేంద్రం (సి హెచ్ సి) ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు దశల వారి ఆందోళన తో ఫలితం లేక పోవడం వలన గత్యంతరం లేని పరిస్థితిలలో ఈ నెల 30 నుండి నిరవధిక సమ్మె కు వెళ్ళుతున్నట్లు కార్మికులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఫణికుమార్ కు సమ్మె నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు భవాని మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు దశల వారీగా గత 20 రోజులు నుండి నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన తెలుపుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడం తగదు అన్నారు. కార్మికులకు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే... బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని, సంవత్సరానికి 2 జతలు యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు సమస్యలును సంబందించిన అధికారులు 29 లోగా జోక్యం చేసుకొని పరిష్కారం చేసి 30నుంచి జరిగే విధుల బహిష్కరణ కార్యక్రమం నివారించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, ఎల్లజి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది గోడ పత్రికను ఆవిష్కరించిన సభాపతి అయ్యన్న



గొలుగొండ సెప్టెంబర్ 21 మనం న్యూస్:- మండలంలోని కొత్త ఎల్లవరం గ్రామంలో పొలం పిలుస్తుంది వాడత తిరగను గోడ పత్రికను సభాపతి అయ్యన్నపాత్రుడు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు రైతులు యాంత్రికరణ వైపు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి జయరాం, నర్సీపట్నం జనసేన పా


# 23న నక్కపల్లి లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ తాసిల్దార్ అంబేద్కర్



నక్కపల్లి సెప్టెంబర్21 మనం న్యూస్ : జిల్లాలో నక్కపల్లి మండలం లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఈ నెల 23న నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తాసిల్దార్ అంబేద్కర్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ జయరాం ఈనెల 23న ఉదయం 10-00 గంటలకు నిర్వాసితుల నుంచి వినతుల స్వీకరించడం జరుగుతుందని ఇది నక్కపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, భూమిసేకరణలో నేటి వరకు నష్టపరిహారం అందని రైతులు వారి వద్ద ఉన్న పూర్తి డాక్యుమెంట్ ఆధారాలతో హాజరు కావాలని తాసిల్దార్ కోరారు. సోమవారం ఉదయం 10-00 గంటల నుండి, జెడ్.ఎమ్.,ఏపీఐఐసీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## 10 లీటర్ల నాటు సారాతో మహిళా అరెస్ట్

గొలుగొండ సెప్టెంబర్ 21 మనం న్యూస్:- కృష్ణా దేవి పేట ఎస్సై టీ దివ్య తెలిపిన వివరాల ప్రకారం ఏ ఎల్ పురం గ్రామంలో ఎస్టీ కాలనీకి చెందిన పాంగి సత్యవతి 10 లీటర్ల నాటు సారా తో మహిళను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై దివ్య తెలిపారు. అదేవిధంగా నాటు సారా తయారు చేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.



# ప్రభుత్వ వైఫల్యంతోనే చిన్నారుల మరణాలు

**పాఠశాలలో ఆరోగ్యాకార్యకర్తలను నియమించాలి.**

అనంతగిరి సెప్టెంబర్ 21(మనంన్యూస్)కూటమి ప్రభుత్వం వైఫల్యంతోనే పాఠశాలలో చిన్నారుల మరణాలు సంభవిస్తున్నాయని అనంతగిరి మండల అధ్యక్షురాలు శెట్టి నీలవేణి వ్యాఖ్యానించారు. అనంతగిరి మండలంలోని టోకూరు గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నూకూరు అప్పలకొండ అనే విద్యార్థిని శనివారం ఉదయం ఎస్.కోట ఆసుపత్రిలో మృతి చెందగా ఇదే రోజు పినకోట ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సిరగం లాస్య అనే బాలిక పచ్చికామెర్లతో మృతి చెందిందని ఈ రెండు ఘటనలు తీవ్రంగా కలిసి వేశాయని ఆమె పేర్కొన్నారు .

అత్యవసర సేవలు అందించాల్సిన వైద్యాధికారులు సమ్మెబాట పట్టడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం అంతంత మాత్రంగానే అందడంతోనే ఈ మరణాలు సంభవించాయని ఆమె ఆరోపించారు .గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేని విధంగా ఏజెన్సీలోని అన్ని ఆసుపత్రులలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్యుల్ల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబించడంతో నేడు వారు సమ్మె బాట పట్టారని వైద్యులు సమ్మెలో ఉండగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె పేర్కొన్నారు .ఈ కారణంతోనే విద్యార్థులను అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్ళగా వారి ఆరోగ్య పరిస్థితిని కిందిస్థాయి వైద్య సిబ్బంది పూర్తిగా అవగత పరుచుకొని వైద్యం అందించడంలో సమస్యలు తలెత్తి ఉండవచ్చునని ఆమె అన్నారు. దాంతో అనారోగ్య బారినపడిన విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం మైదాన ప్రాంతాలకు తరలిస్తుండగానే ఈ రెండు మరణాలు సంభవించేయని ఆమె అన్నారు .

అదేవిధంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందవలసిన మెనుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదని ఆమె ఆరోపించారు .విద్యా సంవత్సరం మొదలయ్యి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ వారికి అందించాల్సిన మెనూ ఏంటనేది ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించకపోగా సరుకుల సరఫరాలను లోటుపాట్లు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు .సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో వరుస ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకవడంలేదని ఆమె ఆరోపించారు .గ్రామాలలోనూ జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా మంచి ప్రభుత్వం పేరిట ఆర్భాటాలకు పోతుందని ఆమె ఆరోపించారు.



# కార్మికులు కనీసం వేతనం అమలు చేయాలి

**ఈ నెల 30నుండి వైద్య ఒప్పంద కార్మికులు సమ్మె**



అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): నకాపల్లి జిల్లాలో 8 ప్రభుత్వం ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ, ఫెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు దశల వారి ఆందోళన తో ఫలితం లేక పోవడం వలన గత్యంతరం లేని పరిస్థితి లలో ఈ నెల 30 నుంచి సమ్మె కు వెళ్ళుతున్నట్లు కార్మికులు తెలిపారు . శనివారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో కార్మికులు 21వ రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా కార్మికులు నిరసన తెలుపుతున్న అధికారులు నిమ్మకు నిరీరైతున్నట్లు వ్యవరించడం తగదు అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని, సంవత్సరానికి 2జతలు యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు సమస్యలను సంబందించిన అధికారులు 29 లోగా జోక్యం చేసుకొని పరిష్కారం చేసి 30 నుంచి జరిగే విధుల బహిష్కరణ కార్యక్రమం నివారించగలరని లేకుంటే అధికారులు బాధ్యత వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. సంతోష్, నూకరాజు, వెంకట లక్ష్మి, అడ్డా ప్రసాద్, సుదీర్, సూరిబాబు, లోవరాజు, లక్ష్మి, జగన్నాధం, అడవి రాజు, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కృషి చేద్దాం

**ఎస్ఐ టి.మల్లేశ్వరరావు**

దేవరాపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్ : మొక్కలు నాటి, పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని స్థానిక ఎస్ఐ టి.మల్లేశ్వరరావు పిలుపు నిచ్చారు. దేవరాపల్లిలోని కొరుపోలు కల్లాలు వినాయక మండపం వద్ద నేచురల్ బాయ్స్ ఆధ్వర్యంలో అందజేసిన మొక్కలను శనివారం రైవాడ కాలువ గట్టుపై నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం సామాజిక వనాలు పెంచి, జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, నేచురల్ బాయ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మతత్వం కార్పొరేట్ శక్తులు కలయిక పై సైద్ధాంతికంగా పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి

**ఉత్తర ఆంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ. అజశర్మ**



అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): మతత్వం కార్పొరేట్ శక్తులు కలయిక పై సైద్ధాంతికంగా పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి అని ఉత్తర ఆంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ. అజశర్మ అన్నారు. శనివారం అనకాపల్లి గవరపాలెం గౌరీ గ్రంథాలయం మేడ పై కొణతాల సుబ్రహ్మణ్యం హాలులో ఎస్.ఎస్.ఎస్. నారాయణ అధ్యక్షుతన ఏచూరి సంతాప సభ జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా ఉత్తర ఆంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ. అజశర్మ మాట్లాడుతూ దేశంలో మతత్వ కార్పొరేట్ శక్తులు కలయికపై శక్తి వంచన లేకుండా పోరాట యోధులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని కోరుకుంటూ పార్లమెంటులో అనేక రకాల పోరాటాలు జరిపారన్నారు. 2004 నుంచి 2008 వరకు ప్రభుత్వ రంగం సంస్థలు స్వర్ణజగంగా ఉండటానికి కారణం ఏచూరి అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం మాట్లాడుతూ పార్లమెంట్ లో బయట ప్రజల తరఫున నిక్కచ్చిగా పోరాడిన వ్యక్తి సీతారాం ఏచూరి అన్నారు. పార్టీలు కు భావాలకు సంబంధం లేకుండా అందరూ కలిసి దేశ వ్యాప్తంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు. చివరి వరకు ఎర్రజెండా కప్పుకొని ఆయన నమ్మిన ఆశయాలుకి అనుగుణంగా పనిచేసిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమం గంటా శ్రీరామ్, పెంటకోట శ్రీనువాసరావు, కె.తేరయ్యబాబు, ఆర్. రమేష్ ఉషోదయ విద్యాసంస్థలు చైర్మన్ రమణాజీ, వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం



మధురవాడ సెప్టెంబరు 22మనం న్యూస్... జీవీఎంసీ ఏడో వార్డు పరిధి ఆదిత్య నగర్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల వ్యవధి లో ప్రజలు మెచ్చిన ముఖ్యమయిన కార్యక్రమంలో భాగంగా కూటమి ముఖ్య మంత్రి నారా చంద్ర నాయుడు పిలుపు మేరకు భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాస్ రావు, 7వ వార్డ్ కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ ఆదేశాల మేరకు 7వ వార్డ్ ఆదిత్య నగర లో విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి కి వెళ్లి ప్రభుత్వం వారు ఈ 100 రోజుల వ్యవధిలో అమలు పార్చిన కార్యక్రమంలో కార పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో పోతిన అప్పారావు (పొట్టి),పోతిన వెంకట రావు, బీజేపీ నాయకులు అనిల్ రాజ్, భాజీ, కార్యకర్తలు, సచివాలయ సిబంది అప్పలరాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది క్షేత్ర సందర్శనను జయప్రదం చేయండి



పెదబయలు సెప్టెంబర్ 21మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమము ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్న తరుణంలో మన పెదబయలు మండలంలో 24 న కుంతుర్ల గ్రామం లో ఉదయం 8.30 నుండి గ్రామములో క్షేత్ర సందర్శన రైతులతో గ్రామ సభ నిర్వహించి వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అమలుకాబోతున్న కార్య క్రమాలు వివరించడం,రైతులకు కావలసిన మౌలిక అవసరాలు నమోదు చేయడం జరుగుతుంది.అలాగే మధ్యాహ్నం 2 గంటలకు కీముడు పల్లి గ్రామములో సాయంత్రం 5 గంటల వరకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగును. ఈనెల 25న ఉదయం పెదకొడపల్లి ,మధ్యాహ్నం గంపరాయి గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగును.24 నుండి ప్రతి మంగళవారం, బుధవారం వారానికి 4 సచివాలయం లలో రైతులతో క్షేత్ర పర్యటన చేసి వారి సందేహాలు,సస్య రక్షణా చర్యలు వివరించడానికి మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కూడా ఆయా సచివాలయం గ్రామాలు సందర్శించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. సెప్టెంబర్ నెలలో తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల మండలములో ముంపు బారిన పడి.పూర్తిగా కొట్టుకు పోయిన 20 రెవెన్యూ గ్రామాలకు చెందిన 42 రైతుల వరి పంట నష్ట పరిహారం వివరాలు ప్రభుత్వం ఆదేశించిన నియమ నిబంధనల మేరకు పంట నష్టం వాటిల్లిన వివరాలు ఇచ్చిన ఆన్లైన్ ఆప్ నందు నమోదు చేసి 25 ఎకరాలు పంటకు పూర్తి నష్టం జరిగినట్లు.పంట నష్ట పరిహారం కోసం నివేదికలు పంపించడం జరిగిందనిమండల వ్యవసాయ అధికారి అద్దూరు శ్రీనివాస్ తెలిపారు,

# జీవీఎంసీ క్రికెట్ జట్టు ఘన విజయం

విశాఖపట్నం సెప్టెంబర్ 21: విశాఖ నగరం లో గల జింక్ మైదానంలో జరిగిన తొలి క్రికెట్ మ్యాచ్ లో జీవీఎంసీ జట్టు ఘనవిజయం సాధించిందని జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) రాజు తెలిపారు. జింక్ మైదానంలో శనివారం జరిగిన వి.డి.సి.ఏ ఇన్స్టిట్యూషన్ పూల్ "సి" గ్రూప్ మ్యాచ్లో జీవీఎంసీ క్రికెట్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో హెచ్.పి.సి.ఎల్ జట్టుపై ఘన విజయం సాధించిందని, మొదటిగా బ్యాటింగ్ చేసిన హెచ్ పి సిఎల్ జట్టు 18 ఓవర్లలో 117 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా, హెచ్.పి.సి.ఎల్ తరపున వివేక్ 41 పరుగులు చేశారని, జీవీఎంసీ తరపున త్రినాథ్ 3, సునంద 2, ప్రకాష్, సుబ్రహ్మణ్యం, అనిల్ తలోక ఒక వికెట్ సాధించారని, అనంతరం బ్యాటింగ్ కు దిగిన జీవీఎంసీ జట్టు 18.4 ఓవర్లలో కేవలం 6 వికెట్లు నష్టానికి 118 పరుగులతో ఘన విజయం సాధించిందని, జీవీఎంసీ తరపున నరేష్ 61 పరుగులు చేశారని, జీవీఎంసీ జట్టు విజయానికి ముఖ్య పాత్ర పోషించిన త్రినాథ్, సునంద, ల అద్భుతంగా బ్యాటింగ్ ప్రతిభ చూపిన నరేష్, జీవీఎంసీ క్రికెట్ జట్టు టీం మేనేజర్ సన్యాసిరావు(సన్నీ)లను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి అభినందించి మరిన్ని విజయాలు జివిఎంసికి అందించాలని వారిని ప్రోత్సహించడమైనదని స్పోర్ట్స్ డైరెక్టర్ తెలియజేశారు.



# వంద రోజుల పాలన లో "ఇది మంచి ప్రభుత్వం"

తగరపువలస, సెప్టెంబర్ 21, మనం న్యూస్: జీవిఎంసీ 1 వ వార్డు తెలుగుదేశం పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి, స్కూల్ ఎస్ఎంఎస్ చైర్మన్ దండి వెంకటేష్ అధ్యక్షతన విజన్ 2047 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి ని నాయకులు దస్సశాలువాతో సన్మానించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు తమ్మిన సూరిబాబు, కొప్పల ప్రభావతి రమేష్, పరిమి భువనేశ్వరి, చిలక నర్సింగ్ రావు, ఎర్రింటి వెంకటరమణ, కొప్పల కృష్ణ, తారేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పేకాట నిర్వాహకులపై కేసు నమోదు

**జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

ఎటపాక:మనం న్యూస్:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో కొంతమంది జూదగాలు జూదాల నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎటపాక సిఐ ఎం కన్నప్ప రాజు,ఎటపాక ఎస్సై పార్థసారథి శనివారం ఎటపాక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.అనంతరం పేకాట ను నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులపై బైండోర్ కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎటపాక సీఐ కన్నప్ప రాజు,ఎటపాక ఎస్సై పార్థసారథి మాట్లాడుతూ మండలంలొ ఎక్కడైనా పేకాట, కోడి పందేలు లాంటి జూదాలు నిర్వహించిన ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జూదల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, కావున మండల ప్రజలు,యువత జూదలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పేకాట, కోడి పందేలు ఆడినట్ల అయితే సమాచారం ఇవ్వగలరని వారు తెలిపారు.మండలంలో నకిలీ విలేకరులు ఎక్కువ అయ్యారు అని,వారి అరాచకాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని,,అలాంటి వారు ఎవ్వరైన కనిపిస్తే సమాచారం అందించగలరని వారు ఈ సందర్బంగా తెలిపారు.


# కసింకోటలో పలు గణనాధులను దర్శించుకున్న దాడి రత్నాకర్



కశింకోట సెప్టెంబర్ 21 మనం న్యూస్:- నరసింగపల్లిలో వినాయక నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక స్వామివారిని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే కశింకోట, ఇందిరా నగర్ కాలనీలో వినాయక నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక స్వామివారిని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# రెల్లిల సమస్యలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్యని కలసిన నాయకులు

అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): రెల్లి ల సమస్యల పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్లరామయ్యని రెల్లి సంఘాల నాయకులు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలసి రెల్లి జాతి సమస్యలపై మాట్లాడారు. రెల్లిల ఎస్సీ వర్గీకరణ కోసం సిఎం తో రాష్ట్ర రెల్లి కుల నాయకులతో కలిసి మాట్లాడటానికి అనుమతి తీసుకోవటం జరిగింది. ఈ సందర్బంగా వర్ల రామయ్య మాట్లాడుతూ రెల్లి కుల సంఘాలతో జిల్లాల వారిగా ధర్నా లు చేస్తూ ఎస్సీ వర్గీ కరణ లో రెల్లి కులస్తులకు 5 శాతం ఇవ్వాలని కోరుతూ మీరు చేస్తున్న ధర్నా లు, నిరసన లు, నినాదాలు చూస్తున్నామని ఈ సమస్య పరిష్కరానికి మూడు నెలలు కాలం పడుతోందని అంత వరకు ఓపిక పట్టాలని అధిష్టానం వెల్లడించినట్లు తెలిపారు.



# దేవరాపల్లిలో కారులో 64 కేజీల గంజాయి పట్టివేత

**ముగ్గురు అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లేశ్వర రావు తెలిపారు**




దేవరాపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్ : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శ్రీరాంపురం గ్రామ వై.జంక్షన్ లో గురువారం రాత్రి 64 కేజీల గంజాయి పోలీసుల దాడిలో పట్టుకున్నట్టు ఎస్సై టి.మల్లేశ్వరరావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం శ్రీరాంపురం జంక్షన్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో ఐదుగురు యువకులను గుర్తించారు. కారులో గంజాయి ఉండటాన్ని గుర్తించారు. ఈ దాడి సమయంలో ఇద్దరు పరారయ్యారనీ, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కారులో 32 గంజాయి ప్యాకింగులు ఉన్నాయని ఒక్కొక్క ప్యాకెట్లు రెండు కేజీలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 64 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న ఈ గంజాయి ని ఒడిశా రాష్ట్రం జామిగూడ గ్రామం నుంచి తీసుకొస్తున్నట్లు ముద్దాయిలు తెలిపారు అదుపులోకి తీసుకున్న ముద్దాయిలు, రంజు వీర (28), అర్జున కీర (30), ఇద్దరు వ్యక్తులు కూడా మల్కన్గిరి జిల్లా జమ్మిగుడా మండలం, పనసపుట్టు గ్రామానికి చెందినవారని మూడవ వ్యక్తి, రూడ కార్తీక్ 25, ముగ్గురు వ్యక్తులు పై కేసు నమోదు చేసి చోడవరం కోర్టుకు తరలించినటు ఎస్సై మల్లేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

# రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ



వుంచంగివుట్టు సెప్టెంబర్ 21(మనం న్యూస్): ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై అందిస్తున్న రాజ్మా విత్తనాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సుజనకోట సర్పంచ్ వెంగడ రమేష్ అన్నారు. శనివారం సుజనకోట పంచాయతీ సుజనపేట గ్రామంలో పంచాయతీ పరిధిలో గల రైతులకు రాజ్మా విత్తనాలు అందించారు. రబీ సాగు నేపథ్యంలో ప్రభుత్వ అందిస్తున్న విత్తనాలు ప్రతి రైతు సాగు చేసుకుని ఆర్థికంగా లాభాలు పొందాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు రాజ్మా విత్తనాలు సాగు చేయాలని బయట వ్యక్తులకు అమ్మ రాదని రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవన శాఖల సహాయకులు శ్రీను, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గోదావరి వరద సహాయ పంపిణీ అక్రమాలపై విచారణ చేపట్టాలి

**ఏజీ కోడేరు పంచాయితీ ప్రజలు పిఓ కి వినతి**




చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 21 : చింతూరు మండలంలోని ఏజీ కోడేరు పంచాయతీ పరిధిలో, ఇటీవల గోదావరి వరదల కారణంగా ప్రభుత్వం పంపిన నిత్యవసర సరుకుల పంపిణీపై అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీరబోయిన దిలీప్, కారం నాగేష్, ధర్మల మల్లయ్య వంటి స్థానిక నాయకులు ఈ విషయంపై స్పందిస్తూ, ప్రజాప్రతినిధులు మరియు సచివాలయం సిబ్బంది ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. వీరు చెప్పిన వివరాల ప్రకారం, జులై మరియు ఆగస్టు నెలల్లో వరదలు రావడంతో పంటలు పూర్తిగా నష్టపోయాయి. ప్రభుత్వం నుండి పంపిన బియ్యం, బరకాలు వంటి నిత్యావసర సరుకులు పంచాయతీ పరిధిలో ఉండే బాధితులకు చేరాలని ఉండగా, స్థానిక సిబ్బంది రేషన్ కార్డుల లెక్కల్లో అసత్యాలను నమోదు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు.

ఏజీ కోడేరు పంచాయతీ పరిధిలో మొత్తం 824 రేషన్ కార్డులు ఉన్నప్పటికీ, రికార్డులో 161 అదనపు కుటుంబాలు ఉన్నట్లు చూపించారని, వాటి ఆధారంగా సరుకులను సక్రమంగా పంపిణీ చేయకుండా అక్రమాలు జరిగాయని వారు పేర్కొన్నారు. ఈ అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ అపూర్వ భారత్ పిఓకు వినతిపత్రం అందజేశారు. పిఓ స్పందిస్తూ, “అక్రమాలపై విచారణ జరిపి తప్పు చేసిన వారికి తగిన శిక్షలు తప్పవు” అని హామీ ఇచ్చారు.

# బిజేపి ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ గా పట్నాల రమేష్



మధురవాడ సెప్టెంబరు 22మనం న్యూస్....బిజేపి ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ గా పట్నాల రమేష్ ని నియమిస్తూ పార్టీ నియామక పత్రాన్ని అందజేసింది. ఎన్నికల ముందు బీజేపీ లో చేరి పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు మెరుగ్గా పనిచేసినందుకు పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని తెలియజేస్తూ జిల్లా అద్యక్షులు మేడపాటి రవీంద్ర నియామక పత్రాన్ని అందజేశారు. పాట్నాల రమేష్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన జిల్లా అద్యక్షులు రవీంద్ర కి, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ సత్తరపు వాయునందన రావు కి, పార్టీ రాష్ట్ర నాయకులు ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు, మాధవ్, సురేంద్ర మోహన్, కె ఎన్ ప్రమోద్ చక్రవర్తి కి దన్యవాదాలు తెలియచేసి పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.లి

# 100 రోజుల పాలనపై కరపత్రాలతో ప్రచారం



భీమునిపట్నం, సెప్టెంబర్ 21, మనం న్యూస్: మండలం లోని టి. నగర పాలెం పంచాయతీ లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ టీడీపీ, జనసేన నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సచివాలయం సిబ్బంది సహకారంతో లబ్ది చేకూరే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల టిడిపి నాయకులు కుర్రపల్లి నీటి కాలువ సంఘం మాజీ అధ్యక్షులు తమ్మిన వెంకటరమణ పాత్రుడు, మాజీ సర్పంచ్ పొట్నూరు రాము, భీమిలి మండల జనసేన పార్టీ సెక్రెటరీ పొట్నూరు కొండబాబు, జనసేన పార్టీ ప్రెసిడెంట్ ఇద్దిపిల్లి నానాజీ, టిడిపి సీనియర్ నాయకులు పొట్నూరు వెంకన్న, ఇదిపిల్లి రవి, టిడిపి యూత్ ప్రెసిడెంట్ పోతిన సాయి కుమార్ పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు వరం - సుకన్య సమృద్ధి యోజన పథకం



చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 19:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "సుకన్య సమృద్ధి యోజన"పథకం బాలికల భవిష్యత్తు అభివృద్ధికి పునాది వేస్తోందని రాజమండ్రి తపాలా సూపరిండెంట్ కే. శేషారావు పేర్కొన్నారు. చింతూరు తపాలా కార్యాలయాన్ని సందర్శించిన ఆయన సబ్ డివిజన్ స్థాయి అధికారులతో తపాలా శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు తగిన ప్రోత్సాహం లేకపోవడం వల్ల విద్యలో రాణించలేకపోతున్నారని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు ఈ పరిస్థితికి ప్రధాన కారణమని తెలియజేశారు. సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒకటి నుంచి పది సంవత్సరాల వయసులోపు బాలికలకు పొదుపు ఖాతాలు ప్రారంభించడం ద్వారా వారి భవిష్యత్తు అవసరాలకు ఆర్థికంగా బలం చేకూరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉంచిన పథకాలను గ్రామీణ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి, వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా గ్రామీణులు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం ఆయన చింతూరు సబ్ డివిజన్ పరిధిలోనిగొడ్లగూడం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను తనిఖీ చేశారు. గిరిజన ప్రాంతాల్లో తపాలా సేవలు మరింత చేరువ అవ్వాలని, గ్రామీణ ప్రజల ఆర్థిక అవసరాలకు తపాలా శాఖ మరింతగా సహాయపడాలని సూపరిండెంట్ సూచించారు.కార్యక్రమంలో చింతూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ అబ్దుల్, యం. వో.లు బి. కృష్ణ, కృష్ణార్జున రావు, అబిచర్ల ఏబీపీయం అల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## కలియుగ కర్ణుడు జమాల్ ఖాన్

**నేల కూలిన ఇంటికి ట్రస్ట్ సహాయం**

చింతూరు, 21 సెప్టెంబర్ మనం న్యూస్ : తూలుగొండ గ్రామానికి చెందిన గడసరి ఏసుబాబు ఇంటిపై చింత చెట్టు విరిగి పడటంతో ఆయన ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఈ విషాదం స్థానిక దళిత సంక్షేమ సంఘం ద్వారా చింతూరు ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డా. జమాల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి సహాయానికి ముందుకు వచ్చారు. కలియుగ కర్ణుడిగా పేరొందిన డా. జమాల్ ఖాన్, శనివారం రోజున ఏసుబాబు కుటుంబానికి తన ట్రస్ట్ ద్వారా పది సిమెంట్ రేకులు, తొమ్మిది ఇనుప పైపులు అందజేశారు. అంతేకాకుండా, ఈ సామగ్రిని తూలుగొండ గ్రామానికి తరలించడానికి రూ. 500 రవాణా చార్జీలను కూడా అదనంగా అందించారు.

ఈ సేవా కార్యక్రమం నిస్వార్థంగా చేసిన జమాల్ ఖాన్ ట్రస్ట్ సేవలను దళిత సంక్షేమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబం తరపున డా. జమాల్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు లాడే శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఇంటి సుదర్శన్ కుమార్, గుండెపోగు శ్రీనివాసరావు, నక్కా రజని కుమార్, ఆనంద్, యువజన యూత్ నాయకుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలుడిని జువైనల్ హెూంకు తరలింపు

భీమునిపట్నం, మనం న్యూస్: స్థానిక చిన్న బజార్ కు చెందిన 16 ఏళ్ళ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసిన మైనర్ బాలుడిని ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బాలుడ్ని అరెస్ట్ చేసి జువైనల్ హెూం కు తరలించినట్లు సి.ఐ బొడ్డేపల్లి సుధాకర్ తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం భీమిలి చిన్న బజార్ కు చెందిన బాలిక (16)ను భీమిలి బ్యాంకు కాలనీకి చెందిన బాలుడు (16) ప్రేమించి పెళ్లి చేసుకుంటాననీ చెప్పి గర్భవతిని చేసి మోసం చేసినట్లు బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి అబ్బాయి మైనర్ కావడం తో ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేసి జువైనల్ హెూం కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన భేష్

**5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.**



మధురవాడ సెప్టెంబరు 22మనం న్యూస్....కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం 5వ వార్డు పరిధిలో గణేష్ నగర్ , బోట్ట వాని పాలెం సాయిరాంకాలనీలలో కూటమి నేతల నాయకులు, కార్యకర్తలు ప్రతి చోట ఇంటింటికి స్టిక్కర్లు అతికించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఐదవ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత 100రోజుల్లో జరిగినటువంటి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నటువంటి అభివృద్ధి,సంక్షేమ పథకాల తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమాలత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన గూర్చి ప్రజల్లో మంచి స్పందన వస్తుందని అలానే విజయవాడ వరద బాధితులు ఆదుకోవడంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చూపిన చొరవ అద్భుతమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, జనసేన వార్డు అధ్యక్షులు దేవర శివ, టిడిపి సీనియర్ నాయకులు చలుమోలు శ్రీనివాసరావు (గడ్డి శ్రీను), టిడిపి వార్డు ఉపాధ్యక్షులు వియ్యపు నాయుడు, బిసి సెల్ అధ్యక్షులు బొద్దేపల్లి రంగారావు, యోగేశ్వరరావు, నారాయణరావు, నాగోతి అనిత సచివాలయ సెక్రటరీలు టిడిపి ,జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా వైస్ చైర్మన్‌గా సాయి సుందరరావు




దేవరాపల్లి, సెప్టెంబర్ 21మనం న్యూస్ : అనకాపల్లి జిల్లా దళిత, బడుగు, బలహీన వర్గాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు, దేవరాపల్లి మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ముఖ్య సలహాదారులు కార్లి సాయి సుందరరావు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్ సి )అనకాపల్లి జిల్లా వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. మండలంలోని వడ్రపాలెం గ్రామానికి చెందిన సాయి సుందరరావు పలు సంఘాలలో పనిచేసి, దళిత బహుజనులకు అనేక సేవల అందించారు. ఈ సేవలను గుర్తిస్తూ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ప్రతినిధులు అనకాపల్లి వైస్ చైర్మన్ గా నియమక పత్రాన్ని అందజేశారు.కార్లి సాయి సుందరరావు నేషనల్ హ్యూమన్ రైట్స్ అనకాపల్లి వైస్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల దళిత సంఘాల నాయకులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సత్కారం

అనంతగిరి సెప్టెంబర్ 21 (మనంన్యూస్)ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహిత నరాజి మల్లేశ్వర రావుకి నడిమివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోసూరి హైమావతి పాఠశాల కమిటీ, గ్రామ ప్రజలు విద్యార్థులు మేమెంటో షీల్డ్ పుష్ప గుచ్ఛం దుస్సాలువతో సామూహికంగా సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో నడింవలస పాఠశాల ఉపాధ్యాయురాలు హైమావతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూపాఠశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి సమాజంతో భాగస్వామ్యం చేస్తూ నిత్యం నిరంతరం



ఉన్నతి కోసం పరితపిస్తున్న ఉపాధ్యాయునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా సంతోషం ఉందని అన్నారు.

అవార్డు గ్రహీత నరాజీ మల్లేశ్వరరావు మాట్లాడుతూ మీ మనిషిగా అభిమానించి అభినందించిన పాఠశాల గ్రామ ప్రజలకు, ఎస్ఎంసి కమిటీ సభ్యులకు,పాఠశాల ఉపాధ్యాయు రాళ్ళకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ సత్కారంతో బాధ్యత మరింత పెరిగిందని విద్యాభివృద్ధికి నిబద్ధత కలిగి చిత్తశుద్ధితో, త్రికరణ శుద్ధితో వృత్తినే దైవంగా భావిస్తూ అహర్నిశలు శ్రమిస్తూ నాణ్యమైన విద్య పాఠశాలభివృద్ధికి కృషిచేస్తానని సంతోషం వ్యక్తం చేసారు.చైర్మన్ జర్ర. సీతారాం, కమిటీ సభ్యులు, మధ్యాహ్నం భోజన పథకా నిర్వాహకులు కిలో రత్నమ్మ, సుబ్బమ్మ, అంగన్వాడి టీచర్ అప్పలమ్మ, విద్యార్థులు సత్కారంలో పాల్గొన్నారు.

# జీవో 85 ని రద్దు చేయాలని పి హెచ్ సి వైద్యులు సమ్మె

**విధులు లను బహిస్కరించించిన వైద్యులు**

**జీవో 85 ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద నిరసన సమ్మె**

**పి హెచ్ సి వైద్యులు కు గుడిబండ గా మారిన జీవో ని రద్దు చేయాలి**

**జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్తేరు రాణి, జనరల్ సెక్రటరీ డాక్టర్ తిరుపతి రావు ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ డిమాండ్**







అనకాపల్లి, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి): ప్రభుత్వ పి హెచ్ సి వైద్యులు కు గుడిబండ గా మారిన జీవో 85 ని రద్దు చేయాలని ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం అనకాపల్లి జిల్లా లో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద నిరసన సమ్మె చేపట్టారు రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు శుక్రవారం జీవో 85 ని నిరసిస్తూ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ ఈ నిరసన కు ప్రభుత్వం స్పందిస్తూ ప్రభుత్వం చర్చలకు రెండు రోజులు వ్యవధి ఇవ్వాలని కోరగా దానికి అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లందరూ కూడా మరలా సోమవారము లేదా మంగళవారము ప్రభుత్వం నిర్ణయించిన తేదీన చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా చర్చల కోసం విజయవాడ వెళ్ళానున్నట్లు తెలిపారు. జీవో 85 ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తమ విధులను బహిష్కరిస్తూ ధర్నా చౌక్ వద్ద అన్ని జిల్లాల డాక్టర్లు నిరసన తెలియజేయడ%శీ% జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసోసియేషన్ పిలుపు మేరకు 20 వ తారీకు న అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్స్ అందరూ జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి (డిఎం హెచ్ఓ) లకు నిరసన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ జీవో 85 ని నిరశిస్తూ దానితో పాటు ట్రైబల్ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న డాక్టర్లకు ట్రైబల్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. డాక్టర్ ప్రోగ్రాంకు హాజరవుతున్న డాక్టర్లు అందరకి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం యొక్క అల్లెవెన్సెస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2020 లో జాయిన్ అయిన డాక్టర్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్తేరు రాణి,

జనరల్ సెక్రటరీ డాక్టర్ తిరుపతి రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు డాక్టర్ ఎస్తేరు రాణి, జనరల్ సెక్రటరీ డాక్టర్ తిరుపతి రావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కనక అప్పారావు, ట్రెజరర్ డాక్టర్ వెంకటేష్, డాక్టర్ క్రాంతి, డాక్టర్ యశోద, మనీషా తదితర అనకాపల్లి జిల్లా లో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.

## నగర ప్రజల ప్రశాంతతే నా లక్ష్యం

**నగర సిపి శంఖబ్రత బాగ్చీ**



మధురవాడ సెప్టెంబరు 22మనం న్యూస్....పీఎంపాలెం నేర విభాగం పోలీసు స్టేషన్ను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ శనివారం రాత్రి అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సుమారు గంటన్నరకు పైగా స్టేషన్లో ఉండి చోరీ, నేర సంబంధిత కేసులు, వాటి పురోగతి తదితర రికార్డులను పరిశీలించారు. ప్రతి కేసులోను క్లూస్ టీం విధిగా హాజరయ్యేలా చూడాలన్నారు. బాధితులు పోగొట్టుకున్న వస్తువులను త్వరిత గతిన పట్టుకుని వారికి అందించేలా చూడాలన్నారు. నేర చరిత కల్గిన నింధితుల కదలికలపై నిఘా చర్యలు కొనసాగించాలి. స్టేషన్కు వచ్చే బాధితుల పిర్యాదులు స్వీకరించే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. కొన్ని కేసుల్లో నింధితులు ఎవ్వరనే విషయం తెలిసినా ఇంత వరకు అరెస్టు చేయక పోవడం పై పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోలీసు స్టేషన్ పరిధిలో నేరాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా పెట్రోలింగ్ వ్యవస్థను పెంచాలన్నారు. గంజాయి విక్రయం, వినయోగం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, కళాశాలల్లో ర్యాగింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీనిపై తనకు స్వయంగా పిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటానన్నారు. స్టేషన్లో ఏసీపీతో పాటు ఇద్దరు సీఐలు, ఎస్సైలు సైతం కొత్తవారిని నియమించడం జరిగిందన్నారు. ఇక్కడ నమోదవుతున్న కేసుల ప్రాధాన్య దృష్ట్యా అధికారుల మార్పునకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే నగరంలోని హాస్టల్స్, లాడ్జిల్లో తనిఖీలు చేయడం జరిగిందని, ప్రైవేటు వసతి గృహాలు, స్పా సెంటర్లపై అవసరమైన చర్యలు చేపడతామనాన కార్యక్రమంలో నేర విభాగం డీసీపీ లతామాధురి, క్రైం ఏడీసీపీ ఎం.మోహనరావు, ఉత్తర సబ్డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు, సీఐలు బి.ఎస్.ఎస్. ప్రకాష్, జి బాలకృష్ణ, ఎస్ఐ లు ఆర్ శ్రీనివాస రావు,సురేష్,సునీత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పరిసరాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, సెప్టెంబర్ 21 మనం బ్యూరో: స్వచ్ఛత హీ సేవ - 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి కలెక్టర్ కార్యాలయ పరిసరాల్లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పరిశుభ్రతా చర్యలు చేపట్టారు.శనివారం ఉదయం స్వచ్ఛత హీ సేవ సమైక్యతా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిసరాల్లోని చెత్తను తొలగించి అధికారులు మరియు సిబ్బంది అందరిలో స్ఫూర్తిని నింపారు. పిచ్చి మొక్కలు, గడ్డి, ప్లాస్టిక్ కవర్లు, గాజుపెంకులను తొలగించి చెత్త తొట్టెలో వేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలలో ఒక రోజు కలెక్టరేట్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ బి.దయానిధి, సిపిఓ రామారావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, డి ఎల్ డి ఓ మంజుల వాణి, డిపిఓ శిరీష, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తో పాటు కలెక్టరేట్లో గల అన్ని కార్యాలయాల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యై కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేశారు.

